కార్మికులకు సన్మానం



కార్మికులను సన్మానించిన అసోసియేషన్ నాయకులు పురంధర్‌రెడ్డి తదితరులు

అల్విన్‌కాలనీ: రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం కార్మికులను శాలువాలు కప్పి నగదు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అధ్యక్షులు జనంపల్లి పురంధర్ రెడ్డి మాట్లాడుతూ కార్మికుల సేవలు మరువలేనివన్నారు. ప్రతి దసరా పండగకు సన్మానిస్తామని తెలిపారు. కార్యక్రమంలో కార్యదర్శి ఆర్.రామచంద్రారావు, కమిటీ సభ్యులు ప్రసాద్, శ్రీధర్‌రావు, వెంకటేశ్వరరావు, సూర్యనారాయణమూర్తి, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

పాలీక్లీనిక్ ప్రారంభం

రాయదుర్గం: ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా వైద్యులు పని చేయాలని చేవెళ్ల పార్లమెంటు సభ్యుడు కొండా విశ్వేశ్వర్‌రెడ్డి సూచించారు. గచ్చిబౌలి డివిజన్ గౌలిదొడ్డిలో నూతనంగా ఏర్పాటు చేసిన రాహుల్ ఫార్మసీ, పాలీ క్లీనిక్‌ను ఆయన కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డితో కలిసి బుధవారం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండేలా ధరలు నిర్ణయించాలని సూచించారు. కార్యక్రమంలో డాక్టర్లు రాహుల్, నీలిమ, విద్యాయాదవ్, నితిన్‌యాదవ్, రాజేంద్ర, గోపాలకృష్ణ, మల్లికార్జున, ప్రజాప్రతినిధులు, నాయకులు, కాలనీవాసులు, ఆస్పత్రి ఉద్యోగులు పాల్గొన్నారు.

సైబరాబాద్ కమిషనరేట్‌లో బతుకమ్మ వేడుకలు

రాయదుర్గం: గచ్చిబౌలిలోని సైబరాబాద్ కమిషనరేట్‌లోని పరేడ్ గ్రౌండ్‌లో బుధవారం బతుకమ్మ వేడుకలను నిర్వహించారు. సైబర్ క్రైమ్స్ డీసీపీ బాలాదేవి ఆధ్వర్యంలో ఎస్‌బీ డీసీపీ సాయి శ్రీ, చైల్డ్ సేఫ్టీ వింగ్ డీసీపీ సృజన, ఇతర పోలీసు అధికారులు, పోలీసులు వారి కుటుంబసభ్యులతో కలిసి ఆడిపాడారు. కార్యక్రమంలో సైబరాబాద్ సీపీ అవినాష్‌మహంతి, పోలీసు అధికారులు జోయెల్ డేవిస్, షీటీమ్స్ ఇన్‌స్పెక్టర్ సునీత, సీఏఓ అడ్మిన్ గీత, పోలీసులు, వారి కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

నేడు 'సద్దుల బతుకమ్మ'

కూకట్‌పల్లి: కూకట్‌పల్లి రంగధాముని (ఐడియల్)చెరువు వద్ద గురువారం సాయంత్రం 6 గంటలకు సద్దుల బతుకమ్మ వేడుకలు నిర్వహించనున్నట్లు కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు తెలిపారు. కూకట్‌పల్లి నియోజకవర్గ మహిళలు, కార్యకర్తలు పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందాలని కోరారు.

దేవాలయాల అభివృద్ధికి సహకారం

పటాన్‌చెరు: దేవాలయాల అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తున్నామని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి తెలిపారు. జేపీ కాలనీలో గల శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన కల్యాణోత్సవానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ నిర్వాహకులు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, వెంకటేష, ఆలయ కమిటీ ప్రతినిధులు శ్రీధర్ చారి, చంద్రశేఖర్, వడ్ల కాలప్ప, దయానంద్ చారి తదితరులు పాల్గొన్నారు.

చండీహోమం, అన్నదానం

రామచంద్రాపురం(పటాన్‌చెరు): తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని విద్యుత్‌నగర్ కాలనీలో కౌన్సిలర్ సరితా శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం చండీహోమం, అన్నదానం చేశారు. అలాగే భారతీనగర్ డివిజన్‌లోని అమ్మవారి మండపం వద్ద జరిగిన పూజా కార్యక్రమంలో కార్పొరేటర్ వెన్నవరం సింధు ఆదర్శ్‌రెడ్డి పాల్గొన్నారు.

ప్రజలకు సేవ చేయడంలోనే ఆనందం



బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డా.నరేష్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బీజేపీ నాయకులు, కార్యకర్తలు

కూకట్‌పల్లి: ప్రజలకు సేవ చేయడంలోనే నిజమైన ఆనందం ఉందని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ కొరదాల నరేష్ అన్నారు. బుధవారం ఆయన జన్మదినం పురస్కరించుకొని అభిమానుల సమక్షంలో కేక్ కట్‌చేసి పుట్టినరోజు వేడుకలు చేసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు, కార్యకర్తలు ఆయనకు బొకేలు అందజేసి, శాలువాలతో సత్కరించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా బీజేపీ ఉపాధ్యక్షులు బుచ్చిరెడ్డి, కార్యదర్శి హరికృష్ణ, జిల్లా అధికార ప్రతినిధి వేణు యాదవ్, ఓబీసీ సెల్ ప్రధాన కార్యదర్శి, జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రసాద్, వి.వి. నగర్ అధ్యక్షులు నర్సింగ్‌రావు, పాపిరెడ్డి నగర్ డివిజన్ అధ్యక్షుడు భూపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు సాయి, మనోజ్, రాజిరెడ్డి, గోపాల్‌రావు తదితరులు పాల్గొన్నారు.

కార్మికులకు దుస్తులు పంపిణీ

రామచంద్రాపురం(పటాన్‌చెరు): తెల్లాపూర్ మున్సిపల్ కార్మికులకు విద్యుత్‌నగర్ కాలనీలో బుధవారం కౌన్సిలర్ లచ్చిరాంనాయక్ దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఏటా దసరా పండగ సందర్భంగా నూతన వస్త్రాలను అందజేస్తామన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ బాలాజీ, మాజీ సర్పంచ్ మల్లేపల్లి సోమిరెడ్డి, నాయకులు శేఖర్ పాల్గొన్నారు.

చేనేత వస్త్ర ప్రదర్శన

శ్రీనగర్‌కాలనీ: దసరా, దీపావళి పండగల నేపథ్యంలో అమీర్‌పేట కమ్మ సంఘంలో మినిస్ట్రీ ఆఫ్ టెక్స్‌టైల్స్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో స్పెషల్ ఈవెంట్ ఎక్స్‌పో పేరిట ఏర్పాటు చేసిన చేనేత వస్త్ర ప్రదర్శన మహిళలను అమితంగా ఆకట్టుకుంటుంది. ప్రదర్శనలో రంగురంగుల చీరలు మగువల మనసు దోచుకుంటున్నాయి. దేశంలోని పలు రాష్ట్రాలకు చెందిన చేనేతకారుల సిల్క్, కాటన్ వస్త్రాలు ఎక్స్‌పోలో ఉన్నాయని, ఈ నెల 15వ తేదీ వరకు ఈ ప్రదర్శన వినియోగదారులకు అందుబాటులో ఉంటుందని మినిస్ట్రీ ఆఫ్ టెక్స్‌టైల్స్ వీవర్స్ సర్వీస్ సెంటర్ హెడ్ ఆఫ్ ఆఫీస్ డా.అరుణ్‌కుమార్ తెలిపారు.

సరస్వతీదేవిగా రాజరాజేశ్వరీమాత



జీఏఆర్‌పీ క్వార్టర్స్‌లో.. సరస్వతీదేవిగా రాజరాజేశ్వరీ అమ్మవారు



రాయదుర్గంలో..



గచ్చిబౌలిలోని శివసాయిక్షేత్రంలో సరస్వతీమాతగా అన్నపూర్ణాదేవి



రాయదుర్గం శ్యామ్‌లేట్‌వీధిలో ఊరపోచమ్మతల్లికి ప్రత్యేక అలంకారం



ఖాజాగూడ సాయిఐశ్వర్య కాలనీలో ముత్యాలమ్మ అమ్మవారు

శరన్నవరాత్రోత్సవాల్లో భాగంగా బుధవారం దుర్గాదేవి సరస్వతీమాతగా దర్శనమిచ్చారు. ప్రత్యేక పూజలు, అర్చనలు, సామూహిక పారాయణాలు, చండీహోమం, నవ చండీ యాగం చేశారు. శేరిలింగంపల్లి జంట సర్కిళ్ల పరిధిలో పెద్ద సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు.
గచ్చిబౌలి/రాయదుర్గం:



ఖాజాగూడలోని సాయిఐశ్వర్య కాలనీలో.. పూజల్లో పాల్గొన్న మహిళలు



గచ్చిబౌలిలోని శివసాయిక్షేత్రంలో చండీహోమం



రాయదుర్గంలో.. చిన్నారులకు పలకలు, నోటుపుస్తకాలను అందిస్తున్న సినీనటుడు సుమన్, నిర్వాహకులు భరత్‌కుమార్



రాయదుర్గం శ్యామ్‌లేట్‌వీధిలోని ఊరపోచమ్మ ఆలయంలో పూజలో పాల్గొన్న భక్తులు



సాయివైభవ్ కాలనీలో అమ్మవారి పూజలో ఎమ్మెల్యే గాంధీ, స్థానికులు



రాయదుర్గంలో దుర్గామాతను దర్శించుకున్న పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి, నిర్వాహకులు భరత్‌కుమార్



చందానగర్ సర్కిల్- 21 స్టోర్ కార్యాలయంలో భాగ్యనగర్ మున్సిపల్ ఎంప్లాయీస్ యూనియన్ అధ్యక్షులు రాజేశ్వరరావు

అలరించిన నృత్య ప్రదర్శనలు



మాదాపూర్: శిల్పారామంలో నిర్వహిస్తున్న దసరా ఉత్సవాలు, బతుకమ్మ, శారీస్ ఆఫ్ ఇండియా సందర్శకులను ఆకట్టుకుంటున్నాయి. ఉత్సవాలలో భాగంగా బుధవారం కొత్తగూడెం నుంచి వచ్చిన కూచిపూడి నాట్యగురువు సీత ప్రసాద్ శిష్య బృందం తమ నృత్యప్రదర్శనతో అలరించారు. అలాగే హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ డ్యాన్స్ విభాగం విద్యార్థులు గౌతమ్ మహేశ్వర్, భార్గవి, స్నేహ, స్వాతి, రమ్య సాహితి, త్రైలోక్య, మౌనిత సాహు, శరత్‌కుందూ తదితరులు అలరిపు, నరసింహన్, తిల్లాన తదితర అంశాలను ప్రదర్శించారు.





అన్నమయ్యపురంలో..

మాదాపూర్‌లోని అన్నమయ్యపురంలో నిర్వహిస్తున్న నాద బ్రహ్మోత్సవం కార్యక్రమంలో భాగంగా బుధవారం సాత్విక నృత్యప్రదర్శన అలరించింది. శ్రీ భాస్కర డ్యాన్స్ అకాడమీ గురువు డి.సాత్విక శిష్యబృందంతో గణపతి తాళం, చక్కనితల్లికి, సిరుతనవ్వులవాడు, ఇన్ని రాసులయునికి వంటి కీర్తనలకు నృత్యంతో సందర్శకులను అలరించారు. కార్యక్రమానికి భారతీయం సంస్థ అధినేత జి.సత్యవాణి, మహీంద్ర యూనివర్సిటీ ప్రొఫెసర్ డా.రాజారావు త్రిపురనేని, ఈటీవీ చీఫ్ ప్రొడ్యూసర్ అజయ్‌శాంతి తదితరులు పాల్గొని కళాకారులను అభినందించారు.

నియోజకవర్గాన్ని అగ్రగామిగా తీర్చిదిద్దుతా

- ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ

గచ్చిబౌలి: ప్రజా సంక్షేమం...శేరిలింగంపల్లి సర్వతోముఖాభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్నామని పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే గాంధీ స్పష్టం చేశారు.శేరిలింగంపల్లి సర్కిల్ పరిధిలోని కొండాపూర్, గచ్చిబౌలి, శేరిలింగంపల్లి డివిజన్లలో రూ.5.10 కోట్ల వ్యయంతో చేపట్టే సీసీరోడ్లు, లింకురోడ్డు, బాక్స్ టైప్ కల్వర్టు నిర్మాణ పనులకు ఆయన కార్పొరేటర్లు, అధికారులతో కలిసి బుధవారం శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాలనీలు, బస్తీలలో మౌలిక వసతులు పూర్తి స్థాయిలో కల్పించేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నామన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని అగ్రగామి నియోజకవర్గంగా మారుస్తున్నామన్నారు. కార్యక్రమంలో కొండాపూర్, గచ్చిబౌలి, శేరిలింగంపల్లి కార్పొరేటర్లు గంగాధర్‌రెడ్డి, హమీద్‌పటేల్, రాగం నాగేందర్‌యాదవ్, జీహెచ్‌ఎంసీ శేరిలింగంపల్లి సర్కిల్ అధికారులు, కాలనీవాసులు పాల్గొన్నారు

చందానగర్ డివిజన్ పరిధిలో..

చందానగర్ : చందానగర్ డివిజన్ పరిధిలో సుమారు కోటి రూపాయలతో సీసీ రోడ్ల పనులకు బుధవారం ఎమ్మెల్యే గాంధీ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని సురక్ష కాలనీలో రూ.30 లక్షలు, సత్య ఎన్‌క్లేవ్‌లో రూ.35 లక్షలు, భవానీపురం కాలనీలో రూ.35 లక్షలతో సీసీ రోడ్ల పనులు చేపడతారన్నారు. చందానగర్ డివిజన్ పరిధిలో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తామన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ మంజుల రఘునాథ్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు రఘునాథ్‌రెడ్డి, కార్యకర్తలు, కాలనీవాసులు పాల్గొన్నారు.



కొండాపూర్ డివిజన్‌లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే గాంధీ



చందానగర్‌లో ..శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే గాంధీ

పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన




సీసీ రోడ్ల పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి

పటాన్‌చెరు: పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా అభివృద్ధి చేస్తున్నట్లు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి అన్నారు. బుధవారం పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని ఎస్సీ శ్మశానవాటిక, మున్నూరు కాపు ఫంక్షన్ హాల్, అంబేడ్కర్ కాలనీ, గౌతమ్‌నగర్ కాలనీలలో 4 కోట్ల 77 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్ల పనులకు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్‌తో కలసి ఆయన శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నరసింహారెడ్డి, నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

చిత్ర ప్రదర్శన ప్రారంభం





మాదాపూర్: మహిళా కళాకారులు వేసిన చిత్రాలు సందర్శకులను ఆకట్టుకుంటున్నాయి. మాదాపూర్‌లోని చిత్రమయి స్టేట్ ఆర్ట్ గ్యాలరీలో బుధవారం ఏర్పాటు చేసిన బతుకమ్మ ఉత్సవాలలో భాగంగా చిత్ర ప్రదర్శనను ఏర్పాటు చేశారు. ఈ ప్రదర్శనను ఆర్ట్ గ్యాలరీ డైరెక్టర్ డాక్టర్ కె.లక్ష్మి ప్రారంభించారు. 21 చిత్రాలను ప్రదర్శనలో అందుబాటులో ఉంచినట్టు నిర్వాహకులు తెలిపారు. ఉదయం 10.30 గంటల నుంచి సాయంత్రం 8.00 గంటల వరకు ప్రదర్శన అందుబాటులో ఉంటుందని ఈనెల 13వ తేదీ వరకు కొనసాగనున్నట్టు తెలిపారు.

అమ్మో.. ఆ కిలోమీటరు

- రోడ్డుపైనే పార్కింగ్.. తప్పని ట్రాఫిక్
- లింగంపల్లి రైల్వేస్టేషన్ – నల్లగండ్ల రైల్‌ఓవర్ బ్రిడ్జి వరకు రోడ్డు విస్తరిస్తే మేలు





లింగంపల్లి రైల్వే స్టేషన్ రోడ్డులో ఫుట్‌పాత్‌తో పాటు రోడ్డుపైన వాహనాల పార్కింగ్

శేరిలింగంపల్లి: అందరికీ ఉపయోగకరంగా ఉండాలంటూ చేపట్టిన అభివృద్ధి పనులు ఇబ్బందికరంగా మారాయి. లింగంపల్లి రైల్వే స్టేషన్ నుంచి నల్లగండ్ల రైల్‌ఓవర్ బ్రిడ్జి వరకు కిలోమీటరు మేర రోడ్డు ఉంది. పాదచారుల కోసం ఈ మార్గంలో ఫుట్‌పాత్‌లను నిర్మించారు. కానీ నేడు ఇవి రాకపోకలకు ఇబ్బందికరంగా మారాయి. లింగంపల్లి రైల్వే స్టేషన్ నుంచి నల్లగండ్ల రైల్‌ఓవర్ బ్రిడ్జి వరకు కిలోమీటరు రోడ్డులోనూ, లింగంపల్లి రైల్వే స్టేషన్ 6వ నంబర్ ప్లాట్‌ఫారం వైపు ఉన్న రోడ్డులో నాలుగేళ్ల క్రితం ఇరువైపులా 8 ఫీట్ల మేర ఫుట్‌పాత్‌లను నిర్మించారు. 7 మీటర్ల రోడ్డు వదిలి (కొన్ని ప్రాంతాల్లో 8 మీటర్ల మేర రోడ్డును అభివృద్ధి చేశారు). ఐతే 6వ నంబర్ ప్లాట్‌ఫారం వైపు వచ్చే ప్రయాణికుల వాహనాలు ఇరువైపులా రోడ్డుపైనే నిలిపివేయడంతో రాకపోకలకు తీవ్ర అసౌకర్యం కలుగుతోంది.

- లింగంపల్లి రైల్వే స్టేషన్‌లోని కల్వర్టు వద్ద 5 మీటర్ల మేర రోడ్డు ఉండటంతో నిత్యం ట్రాఫిక్ స్తంభించిపోతుంది.
- లింగంపల్లి రైల్వే స్టేషన్‌లోని 6వ ప్లాట్‌ఫారానికి వెళ్లేందుకు నిత్యం అవస్థలు తప్పడం లేదు
- ముఖ్యంగా తెల్లవారుజాము నుంచి ఉదయం 8 గంటల వరకు, సాయంత్రం 4.30 నుంచి రాత్రి 9 గంటల వరకు ఇబ్బందులు తప్పడం లేదు
- ఫుట్‌పాత్‌లపై ఎలాంటి అక్రమ పార్కింగ్‌లు లేకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



లింగంపల్లి రైల్వే స్టేషన్ 6వ ప్లాట్‌ఫారం వైపు రోడ్డులో ఇరుకుగా ఉన్న కల్వర్టు



